

భాగ్యలక్ష్మి అమ్మవారికి పూజలు చేస్తున్న మంత్రి కొండా సురేఖ





మీరాలంమండిలో.. మేయర్ విజయలక్ష్మి



మీరాలంమండిలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనీల్‌కుమార్ యాదవ్




దర్బార్ మైసమ్మ ఆలయంలో పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ, అమర్ సింగ్

అమ్మా బైలెల్లినాదో..

భక్తిశ్రద్ధలతో బోనాల వేడుకలు | ఆకట్టుకున్న పోతరాజుల విన్యాసాలు | కిటకిటలాడిన ఆలయాలు

అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఆదివారం ఆషాఢ మాసం బోనాలు వైభవంగా నిర్వహించారు. తెల్లవారు జాము నుంచే ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. డప్పు వాయిద్యాలు, పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాల నడుమ అమ్మవారికి బోనాలు, తొట్టెలలు, పట్టువస్త్రాలను సమర్పించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు దేవాలయాలకు వచ్చి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

– అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం



భాగ్యలక్ష్మి పూజల్లో గవర్నర్ బండారు దత్తాత్రేయ, బండి సంజయ్



సుల్తాన్‌షాహీ జగదాంబ ఆలయం వద్ద టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్ గౌడ్, రాకేష్ తివారి



గౌలిగూడ ఆలయం వద్ద.. మాజీ మంత్రి ముఖేష్‌గౌడ్ కుటుంబ సభ్యులు



పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్సీ ప్రభాకర్, అరవింద్, నర్సింగ్‌రావు



సీబీఐ కార్టర్స్‌లోని నల్లపోచమ్మ ఆలయ వద్ద..





కోట మైసమ్మ ఆలయం వద్ద డాక్టర్ లక్ష్మణ్, బాబురాజా, ప్యారసాని వెంకటేష్



చుడిబజార్‌లో.. ఏఐసీసీ ఓబీసీ జాతీయ కో ఆర్డినేటర్ నిర్మల్‌కుమార్ యాదవ్, పుష్పలీల



స్తంభాల మైసమ్మ ఆలయంలో గోపీగౌడ్, శ్రీనివాస్ గౌడ్ కుటుంబీకులు



బోనాలతో శ్యాంరావు ముదిరాజ్ కుటుంబ సభ్యులు



దర్బార్ మైసమ్మ ఆలయంలో..



దర్బార్ మైసమ్మ తొట్టెల ఊరేగింపులో అమర్‌సింగ్ తదితరులు



షేక్‌పేట్ బోనం ఉత్సవాల్లో మాజీ కార్పొరేటర్ లక్ష్మీనర్సింగ్‌రావు యాదవ్ తదితరులు



పురానాపూల్ వద్ద.. కార్పొరేటర్ దర్శన్, సత్యనారాయణ



లాల్‌దర్వాజ అమ్మవారికి బంగారు బోనం సమర్పిస్తున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



అక్కన్న మాదన్న ఆలయంలో బండా ప్రకాష్, ఆలయ కమిటీ సభ్యులు



రేణుకా ఎల్లమ్మ ఆలయంలో..ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి



బోనాలతో మధుసూదన్ గౌడ్ కుటుంబ సభ్యులు





బోనమెత్తిన చిన్నారులు



సబ్జిమండిలో అంబారిపై అమ్మవారు



పూజల్లో నాగ్‌నాథ్ మాశెట్టి



బోనాలతో చిన్నారులు



పూజల్లో తూంకుంట అరుణ్‌కుమార్



వేడుకల్లో సత్తి ప్రకాష్‌రెడ్డి తదితరులు



నాంపల్లి ఏడు గుళ్ల బోనాలలో..



శంకర్‌నగర్‌లో..



సంజయనగర్ నల్లపోచమ్మ ఆలయంలో..



ముగిసిన జర్నలిస్టు ప్రీమియర్ లీగ్

గన్‌ఫౌండ్రీ: గత వారం రోజులుగా జరుగుతున్న కేఎస్‌జీ జర్నలిస్టు 2020 ప్రీమియర్ లీగ్ ఆదివారంతో ముగిసింది. ఈ పోటీల్లో ఎన్‌టీవీపై టీవీ 9, 12 పరుగుల తేడాతో విజయం సాధించి సీజన్–1 విజేతగా నిలిచింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ..నిత్యం విధి నిర్వహణలో బిజీగా ఉండే క్రీడా జర్నలిస్టులు ప్రొఫెషనల్ తరహాలో క్రికెట్ ఆడడం ఎంతో ప్రశంసనీయమన్నారు. ఈ తరహా పోటీలు తరచుగా నిర్వహించాలని సూచించారు. అనంతరం స్పోర్ట్స్ జర్నలిస్టుల అసోసియేషన్ తరఫున పది మంది దివ్యాంగ క్రీడాకారులకు నగదు ప్రోత్సాహక చెక్కులను అందజేశారు. అదేవిధంగా పోటీలో గెలుపొందిన జట్లకు ట్రోఫీలను ప్రదానం చేశారు. హెచ్‌సీఏ ఉపాధ్యక్షుడు బల్జిత్‌సింగ్, సహాయ కార్యదర్శి బసవరాజు, కౌన్సిలర్ సునీల్ అగర్వాల్, తృక్ష ఫుడ్స్ ఎండీ భరత్‌రెడ్డి, సంజయ్, భరణి, శరత్, ఉర్సురమేష్, అర్జున్ పాల్గొన్నారు.







నేడు పాతబస్తీలో అమ్మవారి ఘటాల ఊరేగింపు

చార్మినార్: పాతబస్తీలో సోమవారం జరిగే అమ్మవారి ఘటాల ఊరేగింపునకు ఉత్సవాల నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సామూహిక ఊరేగింపు సందర్భంగా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నామని భాగ్యనగర్ మహంకాళి బోనాల ఉత్సవాల ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య తెలిపారు.

సాయంత్రం 6 గంటలకు చార్మినార్ దాటేటట్లు..

అమ్మవారి ఘటాల ప్రారంభ ఊరేగింపు సోమవారం సా.6 గంటలకు చార్మినార్ దాటేటట్లు దక్షిణ మండలం పోలీసులు కార్యాచరణను రూపొందించారు. ఈ మేరకు నగర పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి ఉత్సవాల నిర్వాహకులతో ఇప్పటికే సమావేశాలు నిర్వహించి పలు సూచనలు చేశారు. అక్కన్న మాదన్న ఆలయ ఘటం ఊరేగింపు 3.30 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5.15 గంటలకు హిమ్మత్‌పురా చౌరస్తాకు..6 గంటలకు చార్మినార్ కట్టడం చేరుకునే విధంగా తమతో సహకరించాలని పోలీసులు నిర్వాహకులకు సూచించారు. అలాగే మీరాలంమండి మహంకాళేశ్వర ఆలయ ఘటం ఊరేగింపు సాయంత్రం 4 గంటలకు బయలుదేరి 6 గంటలకు చార్మినార్ చేరుకోవాలని పోలీసు అధికారులు కోరారు.

నేడు ట్రాఫిక్ ఆంక్షలు..

సోమవారం నిర్వహించనున్న అమ్మవారి ఘటాల సామూహిక ఊరేగింపు సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగనున్నాయి. దక్షిణ మండలంలోని చార్మినార్, మీర్‌చౌక్, ఛత్రినాక, ఫలక్‌నుమా తదితర ఏసీపీల పరిధిలో సోమవారం మధ్యాహ్నం 12 నుంచి రాత్రి 11 గంటల వరకు ఈ ట్రాఫిక్ ఆంక్షాలు అమలులో ఉంటాయని నగర అదనపు ట్రాఫిక్ పోలీసు కమిషనర్ విశ్వప్రసాద్ తెలిపారు.

జీఎన్ఐటీఎస్‌లో 'ఎస్‌డీజీ'పై అవగాహన

గోల్కొండ: పాఠశాల విద్యార్థులకు సాధికారిత కల్పించడంతో పాటు సాధికారిత భవిష్యత్ నాయకులకు అవకాశం కల్పించడం గొప్ప విషయమని డాక్టర్ గౌతమి అన్నారు. ఆదివారం జి.నారాయణమ్మ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఎస్‌డీజీ(క్లీన్ వాటర్ అండ్ శానిటేషన్), క్లైమైట్ యాక్షన్ తదితర వాటిపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలలకు చెందిన 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు.